

పన్నులు వందశాతం వసూలు చేయాలి

● అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 2: జిల్లాలోని మున్సిపాలిటీల్లో వాణిజ్య, గృహ, నీటి పన్నులను వందశాతం వసూలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లాలోని మున్సిపల్‌శాఖ అధికారులతో పన్నుల వసూళ్ళపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పన్నుల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పన్నులు చెల్లించని వారికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఫిబ్రవరి చివరి వరకు 80 శాతం, మార్చి 31 వరకు వంద శాతం పన్నుల వసూళ్లు చేయలని సూచించారు. పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరించే ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 30 సంవత్సరాలు గడిచిన వాణిజ్య దుకాణాల వేలానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. పన్నుల వసూళ్లకు వార్డులవారీగా బృందాలను ఏర్పాటు చేయాలని, శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు కూడా ఏరియాల వారీగా పన్నుల వసూలు విధులు కేటాయించాలని ఆదేశించారు. పన్నుల వసూలుపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్ స్వరూపరాణి, హుజురాబాద్, జమ్మికుంట, కొత్తపల్లి, చొప్పదండి మున్సిపాలిటీల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రేపు జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, ఫిబ్రవరి 2: జిల్లా కేంద్రంలోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీలను ఆదివారం నిర్వహించనున్నామని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నందెల్లి మహిపాల్, కడారి రవి ఓ ప్రకటనలో తెలి పారు. అండర్-8, 10, 12, 14 విభాగాల్లోబాలబాలికలకు రన్స్, జంప్స్, త్రోయింగ్ అంశాల్లో పోటీలను నిర్వహి స్తున్నామన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపే క్రీడా కారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. క్రీడాకారులు తమ బర్త్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు.



లక్ష్యానికి దూరంగా..

● గనులు, భూగర్భశాఖకు రూ.191 కోట్లు టార్గెట్

● ఇప్పటి వరకు వసూలైంది రూ.106 కోట్లు మాత్రమే

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 2: ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే ప్రభుత్వశాఖలో ఒకటైన గనులు, భూగర్భశాఖకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆశించిన రాబడి రాలేదు.. గత ఏడాదికి అదనంగా 20 శాతం జోడిస్తూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం 191 కోట్ల రూపాయల టార్గెట్‌ను నిర్దేశించింది. గనులు, భూగర్భశాఖకు అధిక ఆదాయం చేకూర్చే గ్రానైట్ వ్యాపారం తగ్గుముఖం పట్టడంతో ఆ ప్రభావం శాఖపై కూడా పడింది. ఆర్థిక సంవత్సరం ముగింపు దగ్గరపడుతుండడంతో అధికారులు లక్ష్యాన్ని చేరుకోవడమెలా అని సతమతమవుతున్నారు. ఆదాయాన్ని పెంచే దిశగా క్షేత్రస్థాయిపై దృష్టిసారించారు. ఇందులో భాగంగానే గ్రానైట్ పన్ను చెల్లింపులు, రవాణాలో జరుగుతున్న అవకతవకలపై నజర్ పెట్టిన అధికారులు ప్రత్యేక దాడులు నిర్వహిస్తూ అవకతకలకు పాల్పడిన ఆయా సంస్థలపై కేసులు పెట్టడమే కాకుండా భారీగా జరిమానా విధిస్తున్నారు. జిల్లాలో 316 గ్రానైట్ క్వారీలు, వాటికి అనుబంధంగా 250 కటింగ్ ఫాక్టరీలు, మరో 24 స్టోన్ క్రషర్లు నడుస్తున్నాయి. చైనా మార్కెట్‌పై ఆధారపడిన గ్రానైట్ వ్యాపారం జిల్లాలో తగ్గుముఖం పట్టింది. దీంతో గనులు, భూగర్భశాఖ ఆదాయం గత ఏడాదిలో పోల్చితే తగ్గిపోయింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 171 కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. గత ఏడాది ఆదాయానికి అదనంగా 20 శాతం జోడించి 2023-24 ఆర్థిక సంవత్సరంలో 191 కోట్ల రూపాయలు లక్ష్యంగా నిర్దేశించారు. ఇప్పటి వరకు 106 కోట్లు మాత్రమే వచ్చింది. రెండు నెలల వ్యవధి మాత్రమే మిగిలి ఉంది. గ్రానైట్ క్వారీలు ప్రభుత్వానికి లీజ్ కింద హెక్టార్ విస్తీర్ణానికి 1.6 లక్షల ఫీజును, బ్లాకల ట్రాన్స్‌పోర్ట్‌కు 2,600 సీనరేజి చెల్లించాల్సి ఉంటుంది. కటింగ్ ఫ్యాక్టరీలు స్లాబ్ విధానంలో ఒక బ్లేడ్‌కు నెలకు 8,400 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది.

● గ్రానైట్ క్వారీలపై స్పెషల్ డ్రైవ్....

గనులు, భూగర్భశాఖకు ఆదాయం తగ్గిపోవడంతో రాష్ట్రస్థాయి అధికారుల ఆదేశాల మేరకు జనవరి 22వ తేదీ నుంచి జిల్లా అధికారులు స్పెషల్‌డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు. గ్రానైట్ క్వారీల్లో తనిఖీలు చేపట్టారు. అనుమతి ఇచ్చిన దానికంటే ఎక్కువ విస్తీర్ణంలో మైనింగ్ నిర్వహిస్తున్న ఐదు గ్రానైట్ క్వారీలపై కేసులు నమోదు చేసి భారీగా జరిమానా విధించారు. ఒక క్వారీలో నార్మల్ సీనరేజ్ ఫీజుకు 10 రెట్ల జరిమానాను విధించారు. హుజురాబాద్ మండలం రాంపూర్‌లోని ఎంటర్‌ప్రైజింగ్ ఎక్స్‌పోర్ట్‌కు చెందిన క్వారీకి 1.5 హెక్టార్లలో అనుమతి ఇవ్వగా మరో 366.35 క్యూబిక్ మీటర్లు అధికంగా గ్రానైట్ తీసినట్లు గుర్తించారు. ఆ సంస్థకు 1.04 కోట్ల రూపాయల జరిమానా విధించినట్లు గనులు, భూగర్భశాఖ ఏడీ ఎన్ రామాచారి తెలిపారు. అదే సంస్థకు చెందిన మరొక క్వారీకి 1.6 హెక్టార్లకు అనుమతి ఉండగా అదనంగా 394 క్యూబిక్ మీటర్ల గ్రానైట్ తీసినట్లు గుర్తించి 1.12 కోట్ల జరిమానా విధించినట్లు తెలిపారు. తిమ్మాపూర్ మండలం పోలంపల్లిలోని బీహెచ్‌పీ గ్రానైట్స్ సంస్థకు 2 హెక్టార్లకు అనుమతి ఉండగా అదనంగా 1079 క్యూబిక్ మీటర్ల గ్రానైట్ తీసినటు గుర్తించి ఈ సంస్థకు 3 కోటి 8 లక్షల 59 వేల 400 రూపాయల జరిమానా విధించారు. మల్లాపూర్‌లోని ఎస్ఎల్‌వీ ఎక్స్‌పోర్ట్స్ సంస్థకు 6.81 హెక్టార్లకు అనుమతి ఉండగా అదనంగా 300 క్యూబిక్ మీటర్ల గ్రానైట్ తీసినట్లు గుర్తించి ఈ సంస్థకు 85 .8 లక్షల రూపాయల జరిమానా విధించారు. సుసెన్ గ్రానైట్స్ సంస్థకు 8 హెక్టార్లకు అనుమతి ఉండగా అదనంగా మరో 53 క్యూబిక్ మీటర్ల గ్రానైట్ తీసినట్లు గుర్తించి ఈ సంస్థకు 15.15 లక్షల రూపాయల జరిమానా విధించారు. ఆయా సంస్థలు సకాలంలో ఈ జరిమానాను చెల్లించాలని, లేకపోతే లైసెన్స్‌లు రద్దు చేస్తామని అధికారులు హెచ్చరించారు.

హౌసింగ్‌బోర్డు స్థలాన్ని ఆక్రమిస్తే చర్యలు తప్పవు

● డిప్యూటీ ఈఈ రవిప్రసాద్



జమ్మికుంటలో మ్యాప్ ద్వారా హౌసింగ్‌బోర్డు స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

జమ్మికుంట, ఫిబ్రవరి 2: హౌసింగ్ బోర్డు కాలనీకి సంబంధించిన స్థలాన్ని ఎవరైన ఆక్రమించుకోవాలని చూస్తే చర్యలు తప్పవని హౌసింగ్ బోర్డు డిప్యూటీ ఈఈ రవిప్రసాద్ హెచ్చరించారు. శుక్రవారం జమ్మికుంట పట్టణ పరిధిలోని హౌసింగ్‌బోర్డు కాలనీ స్థలాన్ని పరిశీలించారు. ఖాళీ స్థలంలో మున్సిపల్ అధికారులు పాతి పెట్టిన బోర్డులను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హౌసింగ్‌బోర్డుకు సంబంధించిన ఖాళీ స్థలంలో మున్సిపల్ అధికారులు బోర్డులు పాతి పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. హౌసింగ్ బోర్డు కాలనీ లో మొత్తం 11ఎకరాల 36 గుంటల స్థలం ఉందని, ఇందులో నుంచి మున్సిపాలి టీకి ఎకరం ఆరు గుంటల స్థలాన్ని అప్పగించామన్నారు. ప్రస్తుతం హౌసింగ్‌బోర్డు కాలనీలో ఉన్న ఖాళీ స్థలాన్ని కొంత మంది ఆక్రమించుకోని గృహాలు నిర్మించు కున్నారని, వాటి వివరాలు సేకరించి నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు అంద జేస్తామన్నారు.వారి ఆదేశాల మేరకు చర్యలు చేపడుతామన్నారు. మున్సిపా లిటీకి కేటాయించిన స్థలం పలు చోట్ల ఆక్రమణకు గురైందని, అయినా అధికా రులు స్పందించడం లేదన్నారు. ఆయన వెంట ఏఈ పృథ్వీరాజు, సిబ్బంది ఉన్నారు.

నేడు జిల్లాలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన

కరీంనగర్ అర్బన్, ఫిబ్రవరి 2: రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం కరీంనగర్‌కు రానున్నారు. ఉదయం 9 గంటలకు కరీంనగర్ మార్కెట్ రోడ్ వేంకటేశ్వరస్వామి దర్శనం అనంతరం పట్టణ ప్రముఖులతో సమావేశం అవుతారు. అనంతరం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.

కేసీఆర్, కేటీఆర్‌ను కలిసిన మేయర్, కార్పొరేటర్లు

● పోలీసు కేసులు, ఇతర అంశాలపై చర్చ

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 2: నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు ఆధ్వ ర్యంలో డిప్యూటీ మేయర్‌తోపాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు శుక్రవారం హైదరాబాద్‌లో మాజీ మంత్రి గంగుల కమలాకర్‌తో కలిసి మాజీ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ను కలిశారు. ముందుగా కేసీఆర్‌ను కలిసి ఆయన పరామర్శించిన అనంతరం మంత్రి కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలు, తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కరీంనగర్‌లో భూకబ్జాలు, ఇతరత్రా కేసుల్లో పోలీసులు దూకుడుగా వ్యవహరిస్తూ ఇద్దరు కార్పొరేటర్లపై కేసులు పెట్టి జైలుకు పంపడం, మరికొంత మంది కార్పొరేటర్లను కూడా పిలిచి విచారణ జరిపించడం వంటి అంశాలపై చర్చిం చినట్లు తెలిసింది. తప్పుడు కేసులు పెడితే న్యాయపోరాటానికి వెనుకాడమని భరోసా ఇచ్చినట్లు సమాచారం.

కొనసాగుతున్న ట్రాఫిక్ పోలీసుల స్పెషల్‌డ్రైవ్

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 2: కరీంనగర్‌లో ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు శుక్రవారం కొనసాగాయి. ట్రాఫిక్ సీఐ పర్శ రమేష్ ఆధ్వర్యంలో నగరంలోని పలు చోట్ల పాఠశాల, కళాశాల బస్సులు, వ్యాన్, ఆటోలను తనిఖీ చేశారు. 52 బస్సులు తనిఖీ చేసి 18 వాహనాలకు ఈ చలాన్ ద్వారా జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు. పాఠశాలల బస్సుల్లో చిన్న పిల్లల కోసం కేర్ టేకర్లను అందుబాటులో ఉంచాలన్నారు. డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్‌లు, ధ్రువ పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కరీంనగర్‌లో ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని, నిబంధనలు ఉల్లంఘించిన వాహన డ్రైవర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని రకాల వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రయాణం చేయాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా చేడుతున్న చర్య లకు వాహనదారులు సహకరించాలన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో ట్రాఫిక్ ఎస్ఐ ఇషాక్ పాల్గొన్నారు.



డ్రైవర్ లైసెన్స్, పత్రాలను పరిశీలిస్తున్న ట్రాఫిక్ సీఐ పర్శ రమేష్



డ్రైవర్‌ను బ్రీత్‌ఎనలైజర్‌తో తనిఖీ చేస్తున్న ఎస్ఐ ఇషాక్

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జక్కుల మల్లేశం

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 11: ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, రెండు పేస్కేల్స్ బాండు డబ్బులు ఇప్పించాలని ఎస్‌డబ్ల్యూయూ- ఐఎన్‌టీయూసీ రాష్ట్ర వైస్ ఛైర్మెన్, చీఫ్ ఎగ్జిక్యూటీవ్ జక్కుల మల్లేశం డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో కరీంనగర్ 2 డిపో కార్మికులతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులపై మోపుతున్న పనిభారాన్ని తగ్గించాలని, ఓటీ డ్యూటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వేల్ఫేర్ కమిటీలను రద్దు చేసి, యూనియన్లను పునరుద్ధ రించాలని డిమాండ్ చేశారు. సమా వేశంలో రీజినల్ అధ్యక్షుడు ఎస్‌కే రాజు, ఎస్ఎం చారి, బీఆర్ రావు, సయ్యద్‌జాని, రమేశ్, ఇసాక్, కాసర్ల ప్రభాకర్, సునీత పాల్గొన్నారు.

■ ఉద్యోగ, ఉపాధ్యాయులకు డీఏ ప్రకటించాలి

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 2: పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వెలువడక ముందే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు డీఏను ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ ఖాద్రీ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. 2022 జూలై, 2023 జనవరి, జూలై డీఏ బకాయిలున్నాయ న్నారు. కేంద్ర ప్రభుత్వం మరో డీఏ ప్రకటించనుందని తెలిపారు. డీఏలు, సప్ల మెంటరీ బిల్లులు, సరెండర్, మె డికల్ బిల్లులు, జీపీఎఫ్ పార్ట్‌ఫైనల్, లోన్లు సకాలంలో వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

■ ఇంటర్ ప్రాక్టికల్స్‌కు 322 మంది విద్యార్థుల గైర్హాజరు

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 2: ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షలకు 322 మంది గైర్హాజరైనట్లు కన్వీనర్, డీఐఈవో తెలిపారు. జనరల్ విభాగంలో 1,529 మంది విద్యార్థులకుగాను 1,504, వొకేషనల్ విభాగంలో 1,106 మందికిగాను 809 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారన్నారు. జనరల్ లో 25 మంది, వొకేషనల్‌లో 297 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.

■ అపోలో ఫార్మసీలో ఉద్యోగ అవకాశాలు

గణేష్‌నగర్, ఫిబ్రవరి 2: అపోలో ఫార్మసీలో ఉద్యోగాల కోసం జిల్లాలోని గ్రామీణప్రాంతాల్లోని నిరుద్యోగులు ఈ నెల 5న జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎల్ శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీ రిటైల్ హైదరాబాద్‌లో ఉద్యోగావకాశాలున్నా యన్నారు. ఈ నెల 5 సోమవారం ఉదయం 10 గంటలకు ఈజీఎంఎం కార్యాలయం స్వశక్తి కళాశాల అంబేద్కర్ స్టేడి యం పక్కన ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.

■ జపాన్‌లో హాస్పిటాలిటీ ఉద్యోగాలు

గణేష్‌నగర్, ఫిబ్రవరి 2: తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ టామ్ కామ్ ద్వారా జపాన్‌లో హాస్పిటలిటీ ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ఒక ప్రటకలో తెలిపారు. హోటల్ మేనేజమెంట్‌లో డిప్లొమా లేదా డిగ్రీ ఉన్న అభ్యర్థులు అర్హులన్నారు. హోటల్ పరిశ్రమలో ఎఫ్ అండ్‌బీ/కిచెన్‌లో అనుభవం కలిగి, 22 నుంచి 27 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలన్నారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఈ నెల 5న ఉదయం 10 గంటలకు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ హైదరాబాద్‌లో నిర్వహించ నున్నారన్నారు. వివరాలకు టామ్‌కామ్ హెచ్‌ఆర్ మేనేజర్‌ను 8125251408 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

తెలంగాణను మెడికల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలి

● వైద్యులకు అన్ని రకాలుగా సహకరిస్తాం

● రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



స్వాగత నృత్యం చేస్తున్న యువతులు

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 2: తెలంగాణను మెడికల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు వైద్యులు సహకరించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం కరీంనగర్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆర్థోపెడిక్ వైద్యుల సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుతం అత్యాధునిక వైద్య విధానాలు అమల్లోకి వచ్చినందన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మానవత్వంతో, సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని సూచించారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు పెద్దగా శ్రద్ధ చూపెట్టలేక పోయిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరోగ్యశ్రీ పథకం పరిధిని 10 లక్షల రూపాయలకు పెంచామని తెలిపారు. డాక్టర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చూసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడే వారికి సకాలంలో వైద్యం అందించేందుకు 50 కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ విజయభాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మానకొండూర్ ధర్మపురి ఎమ్మెల్యేలు కవంపల్లి సత్యనారాయణ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, పురుమళ్ల శ్రీనివాస్, డాక్టర్ మోతిలాల్ బంగారు స్వామి, వీరారెడ్డి, తిమ్మారెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.




జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, తదితరులు

నలుగురిపై అదనపు కట్నం కేసు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 2: అదనంగా వరకట్నం కోసం వేధించిన సం ఘటనలో వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెర్కవేడు గ్రామానికి చెందిన భర్త వంగాల సుమన్, అత్తామామలు సుగుణ, స్వామి, బావ సునీల్‌పై కేసు నమోదు చేశామని ఎస్సై రమాకాంత్ శుక్రవారం తెలిపారు. అదే గ్రామానికి చెందిన జ్యోతిని సుమన్ 2023లో ప్రేమ వివాహం చేసుకున్నాడన్నారు. కొంత కాలంగా ఉన్న ఊరిలో ఉపాధి లేకపోవడంతో ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్‌కు వలస వచ్చి ఓ గదిని అద్దెకు తీసుకొని కూలీ పనులు చేస్తున్నారని తెలిపారు. మూడు నెలలు భార్యను సరిగా చూసుకున్న భర్త సుమన్ తన తల్లిదండ్రులు, సోదరుడితో కలిసి అదనపు కట్నం కోసం వేధించడం ప్రారంభించాడు. బాధితురాలు జ్యోతి ఫిర్యాదుతో నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ వివరించారు.

నంది పంప్‌హౌస్ నుంచి

గోదావరి జలాల ఎత్తిపోతలు



డెలివరీ సిస్టర్న్ ద్వారా ఎత్తిపోస్తున్న గోదావరి నీరు

ధర్మారం, ఫిబ్రవరి 2: పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం లోగల కాళేశ్వరం ప్రాజెక్ట్ నంది పంప్ హౌస్ నుంచి శుక్రవారం సాయంత్రం గోదావరి జలాల ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయి. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి అండర్ టన్నెల్ ద్వారా నంది పంప్ హౌస్‌లోకి నీటిని విడుదల చేశారు. అక్కడినుంచి రెండో పంపు మోటార్ ద్వారా 3150 క్యూసెక్కుల నీటిని డెలివరీ సిస్టర్న్ గుండా నంది రిజర్వాయర్‌లోకి తరలిస్తున్నారు. నంది రిజర్వాయర్‌లో నీటి లభ్యత లేదని రిజర్వాయర్ కింద పంటలు సాగు చేసిన ధర్మారం, వెల్గటూర్ మండలాల రైతులు అధికారులకు విన్నవించారు. ఈమేరకు శుక్రవారం సాయంత్రం నంది పంప్‌హౌస్ ద్వారా రిజర్వాయర్‌లోకి నీటి తరలింపు ప్రక్రియను అధికారులు మొదలుపెట్టారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట

దళితుల ఆందోళన


ఆందోళన చేస్తున్న నాగంపేట దళితులు

గంభీరావుపేట, ఫిబ్రవరి 2: తమ భూమి తమకే ఇవ్వాలని నాగంపేటకు చెందిన దళితులు గంభీరావుపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఆందోళనకు దిగారు. 1980-96లో రెండు విడతలుగా అప్పటి ప్రభుత్వాలు సర్వే నంబరు 92/ఏలో ఇళ్ల నిర్మాణం కోసం స్థలాలను కేటాయించి పట్టాలను ఇచ్చిందన్నారు. అప్పటి నుంచి ఆ స్థలాలల్లో తాత్కాలిక గుడిసెలు వేసుకున్నామని, ఇటీవల ఇళ్లు నిర్మించుకునేందుకు తాము సిద్ధమవుతుంటే అదే గ్రామానికి చెందిన కొందరు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఇదేమిటని అడిగితే వేసుకున్న గుడిసెలను తొలగించి, అక్రమ కేసులు పెడుతున్నారని వాపోయారు. భూమిని తమకే ఇచ్చే విధంగా చూడాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నాగంపేటకు చెందిన బాలనర్సు, దేవేంద్ర, దేవరాజు, రాజు, రవి, శంకర్‌బాబు, శేఖర్, రాజవ్వ, లక్ష్మి, లత. లాస్య చంద్రవ్వ ఉన్నారు.

ఆటో బోల్తా.. ఆరుగురికి గాయాలు

వీర్నపల్లి, ఫిబ్రవరి 2:మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయం ఎదుట శుక్రవారం రాత్రి ఆటో బోల్తా పడిన ఘటనలో ఆరుగురికి గాయాలయ్యాయి. వీర్నపల్లికి చెందిన కుటుంబ సభ్యులు ఆటోలో శుభకార్యానికి వెళ్లి వస్తున్నారు.

అటవీశాఖ కార్యాలయం సమీపంలో ప్రధాన రహదారిపై అడవి పంది అడ్డుగా రావడంతో అదుపుతప్పి ఆటో బోల్తా పడింది. ఆటోలో ఉన్న అబ్రహం, ప్రభలత, పుష్ప, సత్తవ్వ, నవనీత, మంజులకు గాయాలయ్యాయి. అదే సమయంలో అటుగా వెళ్తున్న స్థానిక ఎస్ఐ రమేష్ ప్రమాదాన్ని గమనించి గాయపడిన వారిని వెంటనే చికిత్స కోసం అంబులెన్స్‌లో ఎల్లారెడ్డి పేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. క్షత గాత్రులను ఆసుపత్రికి తరలించిన ఎస్ఐని స్థానికులు అభినందించారు.

ఎలుగుబంటి సంచారం

చందుర్తి, ఫిబ్రవరి 2: మండలంలోని ఎనగల్‌లో ఎలుగుబంటి ప్రజల ను బెంబేలెత్తిస్తోంది. శివాలయం నుంచి మామిడిపల్లి గ్రామం వైపు వెళ్లే దారిలో కొత్తచెరువు, నక్క ఒర్రె ప్రాంతంలో రెండు రోజుల నుంచి ఎలుగు బంటి సంచరిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. శుక్రవారం ఓ రైతు చేనులో పత్తి కర్రను నరికి వేస్తుండగా ఎలుగు బంటి వచ్చింది. భయాందోళనకు గురైన రైతు పరుగెత్తి ఇంటికి చేరుకున్నాడు. ఏ వైపు నుంచి వచ్చి ఎలుగుబంటి దాడి చేస్తుందోనని రైతులు, ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. అటవీశాఖ అధికారులు స్పందించాలని, ఎలుగుబంటి నిబంధించాలని కోరుకుంటున్నారు.

విజృంభిస్తున్న విష జ్వరాలు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 2:మండలంలోని పదిరలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఇంటింటా జ్వరంతో మంచం పట్టారు. మండల కేంద్రంతోపాటు సిరిసిల్ల, కరీంనగర్, హైదరాబాద్ పట్టణాల్లో చికిత్స పొందుతున్నారు. ఆర్థిక స్థోమత లేని పేదలు ఇంటికే పరిమితమయ్యారు. గ్రామంలో పారిశుధ్యం లోపించి దోమలు తీవ్రమయ్యాయని గ్రామస్థులు పేర్కొంటున్నారు. వైద్య అధికారులు వచ్చినా నామమాత్రపు పరీక్షలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించిగ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున సెలవు ప్రకటించాలి

గంభీరావుపేట, ఫిబ్రవరి 2 : గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జన్మదినమైన ఫిబ్రవరి 15ను సెలవు దినంగా ప్రకటించాలని, జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని ఆల్ ఇండియా బంజార సేవ సంఘం అధ్యక్షుడు, సేవాలాల్ సోషల్ సర్వీస్ జిల్లా కన్వీనర్ అజ్మీరా భాస్కర్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు.

తెలంగాణ రాష్ట్రంలో 13 శాతం ఉన్న గిరిజనులకు స్థలం కేటాయించాలని, సేవాలాల్ మహారాజ్ భవనాన్ని కట్టించాలని అన్నారు. గత ప్రభుత్వంలో కేవలం హైదరాబాద్‌లో బంజార భవన్ నిర్మించారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ జిల్లా కేంద్రంలో బంజార భవనాన్ని కట్టించి గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

జాతీయస్థాయి పోటీలకు కరీంనగర్ మాస్టర్ అథ్లెట్స్


జాతీయ స్థాయికి ఎంపికైన మాస్టర్ అథ్లెట్స్

కరీంనగర్ స్పోర్ట్స్, ఫిబ్రవరి 2: హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియం లో ఈనెల 8 నుంచి 11 వరకు జరిగే జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్ పోటీలకు జిల్లాకు చెందిన పలువురు మాస్టర్ అథ్లెట్స్ ఎంపికయ్యారు. డిసెంబరు 30,31 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్ పోటీల్లో విశేష ప్రతిభ చాటిన క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని జిల్లా మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పేర్యాల రవీందర్, నీలం లక్ష్మణ్ తెలిపారు. 30 సంవత్స రాల పైబడిన విభాగంలో ఎల్ సత్య, పి యూన్సీ, ఎల్ మానసిక, 35 సం వత్స రాలు పైబడిన వారి విభాగంలో టి రజిత, ఎస్ శ్రీధర్, జి వెంకటే ష్, జి స్వామి, సాయిరాం, 40 సంవత్సరాలు పైబడిన విభాగంలో ఎం రేణుక, కె శోభరాణి, ఎస్ కమల్‌సాగర్, ఎం సంపత్, 45 సంవత్సరాలు పైబడిన విభాగంలో ఎస్ పద్మ, పి రవళి, పి అమరేందర్, ఎ ప్రభాకర్, బి మల్ల య్య, పి చంద్రశేఖర్, ఎ అశోక్, 50 సంవత్సరాలు పైబడిన విభా గంలో సిహెచ్ మునిందర్, 65 పైబడిన విభాగంలో ఎండి షఫి, 80 పై బడిన విభాగంలో ఎన్ వెంకటయ్య ఎంపికయ్యారని వారు తెలిపారు.

రూ.6,600 పలికిన పత్తి ధర

జమ్మికుంట రూరల్, ఫిబ్రవరి 2: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర రూ.6,600 పలికింది. శుక్రవారం మార్కెట్ యార్డుకు 87 మంది రైతులు 938క్వింటాళ్లు విడి పత్తి, ఐదుగురు రైతులు ఐదు క్వింటాళ్ల గోనె సంచుల్లో విక్రయానికి తీసుకు వచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం ద్వారా గరిష్ఠ ధర రూ.6,600, కనిష్ఠ ధర రూ.4,500 చెల్లించి పత్తి కొనుగోళ్లు చేపట్టారు. శని,ఆదివారాలు సాధారణ సెలవు దినాలు కాగా, తిరిగి సోమవారం యార్డులో క్రయ విక్రయాలు ప్రారంభం కానున్నాయి.



క్యూలైన్లలో బారులుదీరిన భక్తులు

రాజన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

వేములవాడ, ఫిబ్రవరి 2: దక్షిణ కాశీ వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రం శుక్రవారం భక్తులతో రద్దీగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు తమ ఇష్ట దైవమైన రాజరాజేశ్వర స్వామి వారి ని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లడానికి ముందుగా రాజరాజేశ్వర స్వామివారిని దర్శించు కునే ఆనవాయితీలో భాగంగా కొద్ది వారాలుగా భారీ సంఖ్యలో భక్తులు వేములవాడకు తరలివస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం వేలాది మంది భక్తులు వేములవాడకు చేరుకున్నారు. ఆలయ కల్యాణ కట్ట లో తలనీలాలు సమర్పించి ధర్మ గుండంలో పవిత్ర స్నానాలు ఆచరించిన అనంతరం సర్వ దర్శనం, శీఘ్ర దర్శనం క్యూలైన్ల మీదుగా ఆలయంలోకి చేరుకొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. స్వామి వారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కును చెల్లించుకున్నారు.

శుక్రవారం సందర్భంగా గర్భాలయ ప్రవేశం నిలిపి వేసి లఘు దర్శనం అమలు చేశారు. భక్తుల రద్దీ అధికంగా ఉన్న కారణంగా కోడె మొక్కు చెల్లింపు కోసం గంటల కొద్దీ సమయం పట్టింది. అనుబంధ ఆలయమైన బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయం సైతం భక్తులతో కిక్కిరిసి పోయింది. భక్తులు అమ్మ వారిని దర్శించుకొని బోనం మొక్కు చెల్లించుకున్నా రు. భక్తులకు ఇబ్బందులు ఎదురు కాకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

అలరించిన శాస్త్రీయ సంగీతం

వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దేవ స్థానంలో నిర్వహిస్తున్న త్యాగరాజ స్వామివారి ఆరాధన ఉత్సవాలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. నాలుగో రోజు శుక్రవారం ఉదయం బాలం భారతి భాగవ తారిణి, సురేఖ భాగవతారిణి హరికథ గానం చేశారు. మధ్యాహ్నం సీహెచ్ రఘు నందన్ సంగీత కచేరి నిర్వహించారు.

సాయంత్రం జయప్రద రామ్మూర్తి వేణువు సోలో కచేరితో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. అనంతరం ఉన్నికృష్ణన్ శాస్త్రీయ సంగీత కచేరి అలరించింది. రాత్రి శాంకరి నృత్య బృందానికి చెందిన వై.విజయ వల్లి నృత్య ప్రదర్శన నిర్వహిం చారు. చివరగా కె.రాజా బృందం భక్త ప్రహ్లాద పౌరాణిక నాటక ప్రదర్శనతో ఆకట్టుకుంది.



యువతుల సాంస్కృతిక ప్రదర్శన, ఉన్నికృష్ణన్‌ను సన్మానిస్తున్న ఆలయ అధికారులు

లక్ష్మీ నరసింహుని సన్నిధిలో మంత్రి దామోదర రాజనర్సింహ పూజలు



ధర్మపురిలో పూజలు చేస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ, కుటుంబ సభ్యులు, ఆలయం పక్షాన మంత్రికి ఆశీర్వచనం, శేష వస్త్ర, ప్రసాదాలు అందజేత

ధర్మపురి, ఫిబ్రవరి 2: ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ కుటుంబ సమేతంగా శుక్రవారం ఉద యం సందర్శించారు. ఆలయ సాంప్రదాయం ప్రకా రం వేదపండితులు, అర్చకులు, సిబ్బంది వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ, స్థానిక వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య వారిని ఘనంగా ఆశీర్వదించారు.

ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, రినోవేషన్ కమిటీ సభ్యులు ఇందారపు రామయ్య వారికి స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు, చిత్రపటం బహూకరించి సత్కరించారు. యాగశాల వద్ద నిర్వ హించిన నరసింహ హోమంలో మంత్రి దామోదర రాజనర్సింహ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో స్వామి వారి నిత్య కల్యా ణంలో మంత్రి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మంత్రి కుటుంబ సభ్యులకు ఆశీర్వచనం అందించి ఆలయం పక్షాన స్వామి శేషవస్త్ర, ప్రసాదాలు అందించి సత్కరించారు.

నరసింహుని దర్శనం ఆనందంగా ఉంది

లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం ఆనందంగా ఉం దని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. స్వామి దర్శనం అనంతరం ఆలయం ఆవరణలో ఆయన కొద్ది సేపు విలేకరులతో మాట్లాడారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి తన ఇళ వేల్పు అన్నారు. స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆలయంలో నిర్వహించే నిత్య అన్నదానం కోసం ఆయన రూ 1,00,000 విరాళాలు అందించారు. అలాగే బ్రాహ్మణ సంఘం అభివృద్ధి కోసం ఆయన రూ 1,01,000 విరాళాలు అందించారు.

బీఆర్ఎస్ పాలనలో ప్రజల ఆకాంక్షలు నిర్వీర్యం

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

రాష్ట్రంలో తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజల ఆకాం క్షలు నిర్వీర్యమయ్యాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలో శుక్రవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసి న విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

బీఆర్ఎస్ పాలనలో ఏళ్ల తరబడి అనేక ఇబ్బం దులు పడ్డ ప్రజలు ఆ పాలన నుంచి విముక్తి కోసమే కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. కాం గ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలకు కట్టుబడి ఉందన్నారు. త్వరలోనే ఒక్కొక్క గ్యారెంటీ పథకాన్ని అమలు చేసి ప్రజాసంక్షేమ పాలన అంది స్తుందన్నారు. రాష్ట్రంలో ఆరోగ్య సేవల మెరుగుద లపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. విద్య, వైద్య రంగాల్లో ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటా మన్నారు. సిబ్బంది నియామకాల ప్రక్రియ అనేది అర్హులైన స్థానికులతో భర్తీ చేయడం కోసం జిల్లా యంత్రాగానికి అప్పగించే దిశగా ఆలోచిస్తున్నా మన్నారు. పలు జిల్లాల్లోని 22 నియోజకవర్గాలు కోల్ బెల్ట్ పరిధిలో ఉండగా పరిశ్రమలు మాత్రం లేవన్నారు.

సింగరేణి సీనరేజి నిధులు కేటాయిం చాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించడం కోసం వెళితే పోలీసులను పెట్టి అడ్డుకున్నారన్నారు. తాము ఎవరిని విమర్శించడం లేదని, కేవలం ఆత్మ విమర్శ చేసుకోవాలని అంటున్నామని ఆయన తెలిపారు. ధర్మపురికి వైద్య పరంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వం లో ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఈ విషయంలో అడ్వకేట్ జనరల్, న్యాయవాదులు సుప్రీం కోర్టులో వాదనలు వినిపిస్తామన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దామోదర రాజనర్సింహ

రైలు కింద పడి వ్యక్తి మృతి

జమ్మికుంట రూరల్, ఫిబ్రవరి 2: జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ రైల్వేస్టేషన్ సమీపంలో ఓ వ్యక్తి ఎక్స్‌ప్రెస్ రైల్లో నుంచి ప్రమాదవశాత్తు కింద పడి శుక్రవారం అక్కడికి అక్కడే మృత్యువాత పడ్డాడు. ఒడిశా రాష్ట్రం బలంగీర్ జిల్లా భారుపాలి గ్రామానికి చెం దిన గోపాల్ ఛాత్రీయా (43) తన కుమారుడు, కుమార్తెతో కలిసి ఎక్స్‌ప్రెస్ రైల్లో ఎక్కి జనరల్ కోచ్‌లో సికింద్రాబాద్‌కు వస్తున్నాడు. మార్గ మధ్యలో బిజిగిరిషరీఫ్ రైల్వేస్టేషన్ సమీపంలో ప్రమాదవ శాత్తు కిందపడి మృత్యువాత పడ్డాడు. మృతుడికి భార్య ద్రౌపతి, ఇద్దరు కుమా రులు, కుమార్తె ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామగుండం రైల్వే హెడ్ కానిస్టేబుల్ జి తిరుపతి తెలిపారు.

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య


సాగర్

ముస్తాబాద్, ఫిబ్రవరి 2: మండలంలోని మోర్రా యిపల్లె గ్రామానికి చెందిన గూడ సాగర్ (18) శుక్ర వారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై శేఖర్‌రెడ్డి వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సాగర్ ఇంటర్ పూర్తి చేసి ఢిల్లీలో కంప్యూటర్‌పై శిక్షణ తీసుకొని వచ్చాడు. తిరిగి ఢిల్లీ వెళ్లే క్రమంలో ఉద్యోగం వస్తాదో? రాదో?నని మనస్తాపం చెందాడు. గ్రామానికి సమీపంలోని కోళ్ల ఫారంలోకి వెళ్లి ఉరేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

క్లాత్ స్టోర్‌లో అగ్ని ప్రమాదం

రూ.3 లక్షల ఆస్తి నష్టం

కొడిమ్యాల, ఫిబ్రవరి 2: మండల కేంద్రంలోని శ్రీ సుమంగళి క్లాత్ స్టోర్‌లో గురువారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. సుమారు రూ.3 లక్షల ఆస్తి నష్టం జరి గినట్లు బాధితుడు బుర్ర సంతోష్ పోలీ సులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రమాదంలో దుకాణంలో ఉన్న పట్టు చీరెల తో పాటు ఫర్నిచర్ కాలిపోయినట్లు బాధితు డు తెలిపాడు. ప్రమాదం ఎలా జరిగింది అనేది తెలియటం లేదు. సంఘటన స్థలా న్ని హెడ్ కానిస్టేబుల్ అర్షరాజు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ వి. రవీందర్ పరిశీలించారు.



10న 'నవోదయ' ప్రవేశ పరీక్ష

చొప్పదండి, ఫిబ్రవరి 2: నవోదయ విద్యాలయం లో 9, 11 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు ఈనెల 10న ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ మంగ తాయారు ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తరగతి ప్రవేశ పరీక్ష కోసం 1,745, 11వ తరగతిలో ప్రవేశాలకు 1,144 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నార న్నారు. వీరి కోసం కరీంనగర్‌లో 11 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హాల్ టికెట్‌లను ఆన్ లైన్‌లో ఉంచామని, డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

గురుకుల సీవోఈ ఇంటర్ ప్రవేశ పరీక్ష రేపు

మానకొండూర్, జనవరి 2: సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న గురుకుల సీవోఈ ఇంట ర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్ష ఈ నెల 4న నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలల డీసీవో శ్రీని వాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఇంటర్మీడియట్ కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థు లు ఆన్‌లైన్‌లో హాల్‌టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఆది వారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే ప్రవేశ పరీక్షకు హాజరు కావాలనికోరారు.

కడుపునొప్పి భరించలేక వివాహిత ఆత్మహత్య

ధర్మారం, ఫిబ్రవరి 2: ధర్మారం మండలం ఖిలావన పర్తి గ్రామానికి చెందిన భూతగడ్డల వసంత (29) అనే వివాహిత గురువారం సాయంత్రం కడుపునొప్పి బాధ భరించలేక పురుగుల మందు ఆత్మహత్యకు పాల్పడిందని ఎస్సై సత్యనారాయణ తెలిపారు. మూ డేళ్ల నుంచి ఆమె కడుపు నొప్పితో బాధపడుతోంది. ఈ క్రమంలో గురువారం తీవ్రంగా కడుపునొప్పి రావడం తో బాధ భరించలేక సాయంత్రం పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలుకు వైశాలి (10), గునజ(6)కు మార్తెలున్నారు. శుక్రవారం మృతు రాలి సోదరుడు నూనె మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సత్య నారాయణ తెలిపారు.

ద్విచక్రవాహనాలు ఢీ ముగ్గురికి గాయాలు

మానకొండూర్, ఫిబ్రవరి 2: మండలంలోని పోచం పల్లి వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. కరీంనగర్‌లోని మంకమ్మతోట కుచెందిన ఎదులాపురం జగన్(58), మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన పొట్టాల లక్ష్మయ్య(50), పని నిమిత్తం పోచంపల్లికి ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి వస్తున్నారు. పచ్చునూర్‌కు చెందిన ఎరవెల్లి కు మార్(40) కరీంనగర్ నుంచి పచ్చునూర్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు కాగా 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రి కి తరలించారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 2: కరీంనగర్ కశ్మీర్‌గడ్డ ప్రాంతంలో గత నెల 30న మంటలు అంటుకుని కాలిన గాయాలతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొం దుతున్న ఎండీ ఖాసీం(55) శుక్రవారం మృతి చెందాడని రెండో టౌన్ సీఐ ఓ వెంకటేష్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం... ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్న ఖాసీం జనవరి 30న ఇంటి వద్ద ఉన్న సమయంలో అతని బట్టలపై శానిటైజర్ బాటిల్ పడింది. కొద్దిసేపటి తరు వాత ఖాసీం బయటకు వచ్చి బీడీ తాగేందుకు అగ్గి పుల్లను వెలిగించగానే అతనికి ఒంటిపైన బట్టలకు మం టలు అంటుకున్నాయి. స్థానికులు మంటలను ఆర్పివేసి ప్రభుత్వ ఆసుపత్రికి, ఆ తరువాత ఎంజీఎంకు తరలిం చారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి కొడుకు మహ్మద్ ఫహద్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలి పారు. కాగా ఖాసీం కొడుకుపై స్థానిక నాయకులు అక్రమ కేసు పెట్టించి జైలుకు పంపించటంతో మన స్తాపంతోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడని సోషల్ మీడియా లో ప్రచారం జరుగుతున్నది.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ల రమేష్

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 2: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగ్గిళ్ల రమేష్ అన్నారు. శుక్రవారం రేకుర్తిలో పశ్చిమ జోన్ కార్యవర్గ సమావేశం ఎడమ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ఛలో గావ్ అభియాన్ కార్యక్రమంలో గడప గడపకు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వాసాల రమేష్, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి జాడి బాల్‌రెడ్డి, శివకుమార్, కార్పోరేటర్ జితేందర్, బండ రమణారెడ్డి, పొన్నాలరాము, నెలకొండ ప్రసన్న రెడ్డి చంద్రగిరి వేణు, ఎం లక్ష్మిరాజము, పింగిలి ప్రతాపరెడ్డి, నాంపల్లి శంకర్, లాల మురళి సిద్ధి సంపత్, దయ్యాల మల్లేశం, అప్పల శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీకి తరలిన డీటీఎఫ్ నాయకులు

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 2: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ విద్యావిధానాన్ని నిరసిస్తూ దేశరాజధాని ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద అఖిల భారత విద్యా హక్కు ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాకు చెందిన పలువురు డీటీఎఫ్ నాయకులు ఢిల్లీకి తరలి వెళ్లారు. డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) రాష్ట్ర, జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో శుక్రవారం 46 మంది సంఘ ప్రతినిధుల బృందం రామగుండం నుంచి ఢిల్లీకి వెళ్లినట్లు తెలిపారు. ఢిల్లీకి వెళ్లినవారిలో డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైద్యుల రాజిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బి.శ్యాం, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఎం.రఘుశంకర్‌రెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటి కన్వీనర్ పల్కల ఈశ్వర్‌రెడ్డి, రాష్ట్ర పూర్వ ఆడిట్ కమిటీ కన్వీనర్ డి.ఏసురెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి తూముల తిరుపతి, జిల్లా ప్రతినిధులు ఆవాల నరహరి, ఎం.విష్ణు, ఏబూషి శ్రీనివాస్, వి.రాంకిరణ్, పి.నర్సయ్య, బి.సుదర్శన్‌రెడ్డి, ఏ.రాంమోహన్, మండల బాధ్యులు బి.శ్రీనివాస్, కె.వెంకటస్వామి, కె.శ్రీనివాస్, సంపత్ తదితరులున్నారు.

హౌసింగ్ బోర్డులో ఓటర్లకు అవగాహన



హౌసింగ్‌బోర్డులో ప్రతిజ్ఞ చేస్తున్న ఓటర్లు

జమ్మికుంట రూరల్, ఫిబ్రవరి 2: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో కౌన్సిలర్ శ్రీపతి నరేష్ ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఆనంతరం నిర్వహించిన మహాసభలో మహిళా సంఘాల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీఎల్ఎఫ్ ఆర్పీ మంజుల, టిఎల్ఎఫ్ ఆర్ సరళ, వార్డు ఆఫీసర్ తరంగిణి, బిఎల్ఓ షాహిన్, తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ కూడలిలో సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి

ఇల్లందకుంట, ఫిబ్రవరి 2: మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు మోతుక్కారి శ్రీనివాస్‌గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కూడలి సమీపంలోనే తహసీల్దార్ కార్యాలయా నికి వచ్చే ప్రజలు, పక్కనే శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయానికి వచ్చే భక్తు లు రోడ్డు దాటుతుంటారని తెలిపారు. అలాంటి సమయంలో వాహనాలు హను మకొండ వైపు, భూపాలపల్లి వైపు అతివేగంగా వెళ్తుండటంతో ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారన్నారు. ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు.

పెండింగ్ స్కాలర్ షిప్‌లు విడుదల చేయాలి

వీణవంక ఫిబ్రవరి 2: రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్ షిప్‌లు వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారావు వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యావిధానం ప్రభుత్వ విద్యా వ్యవస్థను నాశనం చేసే విధంగా విద్యను కాషాయికరణ చేసే విధంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలరిషిప్‌లు వెంటనే విడుదల చేయాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని అద్దె భవనాల్లో ఉన్న పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కనకం సాగర్, నాయకులు వంశీశ్రీకాంత్, విజయ్, భాను చందర్ తదితరులు పాల్గొన్నారు.

టెండర్లకు ఆహ్వానం

గణేష్‌నగర్, ఫిబ్రవరి 2: జిల్లాలోని ప్రభుత్వ గిరిజన బాలురు (110), బాలికల (104) వసతి గృహాల విద్యార్థులకు వస్తువులు సరఫరా చేసేందుకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజనఅభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 సంవత్సరానికి స్కూల్ బ్యాగులు, షూస్, సాక్స్, స్లిప్లర్లు, నైట్‌డ్రెస్, టీషర్ట్స్, షార్ట్స్, ట్రాక్ సూట్, ఇన్నర్‌వేర్‌లు సరఫరా చేయుటకు గిరిజన సంక్షేమ శాఖ స్పెసిఫికేషన్ ప్రకారం సరఫరా చేసేందుకు కొటేషన్లు కోరుతున్నామన్నారు. ఈ నెల 7వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు టెండర్లు సమర్పించాలని తక్కువ టెండర్ సమర్పించిన వారికి స్పెసిఫికేషన్‌ప్రకారం కేటాయించడం జరుగుతుందన్నారు.

రేపు 'కొన్ని మబ్బులు' పుస్తకావిష్కరణ

కరీంనగర్ కల్చరల్, ఫిబ్రవరి 2: తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో రచయిత విలాసాగరం రవీందర్ రచించిన 'కొన్ని మబ్బులు' పుస్తకావిష్కరణను ఆదివారం సాయంత్రం 4-30 గంటలకు గణాంకభవన్‌లో నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు సీవి కుమార్, దామరకుంట శంకరయ్యలు ఒక ప్రకటనలో తెలిపారు. ఫిలిం సొసైటీ అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరు కానుండగా సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణరావు పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారని పేర్కొన్నారు. అతిథిగా బూర్ల వేంకటేశ్వర్లు పాల్గొంటారని తెలిపారు.

'తండాలను పంచాయతీలు చేసిన ఘనత బీఆర్ఎస్‌దే'



గిరిజన సమ్మేళనంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 2: బీఆర్ఎస్ ప్రభుత్వం తండాలను పంచాయతీలు చేసి అభివృద్ధి చేసిందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. శుక్రవారం నగరశివారులోని ఓ ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ ఎస్టీసెల్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గిరిజన ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పార్టీని బొందపెట్టడం రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డిలు మాట్లాడుతున్నారని, వాళ్లిద్దరి గురువులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబునాయుడులతోనే కాలేదు... వీళ్లతో ఏమవుతుందని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 1,60,083 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, కేసీఆర్ ప్రభుత్వం భర్తీ చేసిన ఉద్యోగులకు రెండు నెలలుగా జీతాలు వేశారో లేదో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం స్టాఫ్‌నర్సు ఉద్యోగాలకు పరీక్ష నిర్వహిస్తే ఎన్నికల కోడ్‌తో నియామకపత్రాలు ఇవ్వడంలో అలస్యమైందని, ఇప్పుడు రేవంత్‌రెడ్డి సర్కార్ తామే నియామకాలు చేపట్టామంటూ పత్రాలను ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఎంపీగా బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి ఐదు కొత్తలు తీసుకురాలేదని, కనీసం తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాలనుకూడా తిరుగలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా మాజీ చైర్మన్ జీవీ రామకృష్ణారావు, రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య, బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఎల్.రూప్‌సింగ్, రవీందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొనాలి

భగత్‌నగర్, ఫిబ్రవరి 2: ఈ నెల 16న దేశ వ్యాప్త సమ్మెలో భవ నిర్మాణ కార్మికులు పాల్గొనాలని తెలంగాణ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, ప్రధానకార్యదర్శిపిట్టల సమ్మయ్యలు పిలుపునిచ్చారు. శుక్రవారం ఏఐటియుసీ నాయకులు లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు.

ఈ సంధ్భంగా వారు మాట్లాడుతూ కేద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా, కార్మిక రైతు వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న కార్మికులు సమ్మె పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యుడు నర్సయ్య, సుల్తాన్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌లో 13 వాహనాలు సీజ్



వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ రమేష్

హుజూరాబాద్, ఫిబ్రవరి 2: హుజూరాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్‌లో టౌన్ సీఐ బొల్లం రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా నంబర్ ప్లేట్లు, డ్రైవింగ్ లైసెన్స్ లేని 13 వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ రమేష్ మాట్లాడుతూ వాహనదారులు లైసెన్స్, ఇన్సూరెన్స్, హెల్మెట్, ఆర్సీ తప్పకుండా వెంట ఉంచుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనాలపై జరిమానా విధిస్తామన్నారు. మోటర్ సైకిళ్లపై త్రిబుల్ రైడింగ్ చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చదువులో బాలికలు ముందుండాలి

● పాఠశాలల్లో 'స్నేహిత' కార్యక్రమం

హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 2: పోటీ పడి బాలికలు చదువుకోవాలని చెల్పూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మధుకర్‌అన్నారు. స్నేహిత కార్యక్రమంలో భాగంగా మండలంలోని చెల్పూర్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్, పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో వివిధ అంశాలపై బాలికలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలురతో సమానంగా బాలికలు చదువులో రాణిస్తున్నారన్నారు. బాలికల ఉన్నత చదువు కోసం ప్రోత్సాహించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం డాక్టర్ జరీనా మాట్లాడుతూ బాలికలు ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యూకేటర్ రేష్మ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

● చొప్పదండి: మండలంలోని రాఘంపేట జడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో స్నేహిత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గుడ్ టచ్..బ్యాడ్ టచ్. స్వీయ రక్షణ, హెల్త్ అండ్ న్యూట్రిషిన్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వేణుకుమార్, ప్రధానోపాధ్యాయుడు లచ్చయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, డాక్టర్ శ్రీకాంత్, ఎఎస్ఐ రాజయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కాగా ఆర్నకొండ జడ్పీ హైస్కూల్‌లో జరిగిన స్నేహిత కార్యక్రమంలో ఏసీడీపీవో సౌందర్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

● మానకొండూర్ : మండలంలోని పచ్చునూర్, వెల్ది గ్రామాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్నేహిత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మీ మాట్లాడుతూ బాలికలు పరిశుభ్రత పాటిస్తూ చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. అంతేకాకుండా లింగవివక్ష, బాల్య వివాహాలు, ఇంటర్నెట్‌తో పాటు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆసుపత్రి వైద్యులు గోపాల్, వసుందర, ఎఎస్ఐ బాస్కరాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● జమ్మికుంట రూరల్ : జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు స్నేహిత కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ ఎస్ తిరుపతయ్య శుక్రవారం అవగాహన కల్పించారు. బాల బాలికల సంరక్షణ, ఆరోగ్యం, లైంగిక వేధింపులు, తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్ సమ్మయ్య, మెడికల్ ఆఫీసర్ హిమబిందు, ఐఎస్ఐ రాధకృష్ణ, ఎఈఓ మహేందర్, ఉపాధ్యాయులు చైతన్య, దేవదాస్, సురేష్, ప్రకాష్, నరహరి, శ్రీనివాస్, ప్రేమలత, రజిత, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

● గంగాధర: విద్యార్థినిల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని డీఆర్‌డీ వో పీడీ శ్రీలత అన్నారు. శుక్రవారం గంగాధర జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన స్నేహిత కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, చైల్డ్ హెల్ప్‌లైన్ సౌకర్యం లభ్యత, వేధింపులు ఎదురైనప్పుడు ఎలా స్పందించాలనే విషయంపై విద్యార్థినిలకు అవగాహన కల్పించాలన్నారు. కార్య క్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ రమాదేవి, ఏవో రాజు, కళాశాల ప్రిన్సిపాల్ సౌజన్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని అన్నారు.

ప్రభుత్వ సలహాదారుడిని కలిసిన వొడితెల ప్రణవ్



పుష్పగుచ్ఛం అందజేస్తున్న ప్రణవ్

హుజూరాబాద్, ఫిబ్రవరి 2: రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వేణుగోపాల్‌రావును శుక్రవారం హైదరాబాద్‌లో హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ముగిసిన జంగిలి సాగర్ కస్టడీ

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 2: భూకబ్జాలు, బెదిరింపుల కేసులో అరెస్టు అయి జైలులో ఉన్న కార్పొరేటర్‌ను పోలీసు కస్టడీకి తీసుకుని 24 గంటలు ముగియటంతో శుక్రవారం ఉదయం కరీంనగర్ కోర్టులో హాజరుపరిచి, జడ్జి ఆదేశాలతో జైలుకు తరలించారు. కాగా పోలీసులు కస్టడీకి తీసుకున్న అనంతరం ఆయన ఇంటిలో సోదాలు జరిపి పలు కీలకమైన పత్రాలను స్వాధీనం చేసుకుని, ఆధారాలను సేకరించారు. అనంతరం పలు కోణాల్లో సాగర్‌ను ప్రశ్నించిన పోలీసులు కేసుకు సంబంధించిన కీలక సమాచారాన్ని రాబట్టినట్లు తెలుస్తోంది.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గణేష్‌నగర్, ఫిబ్రవరి 2: నగరంలోని కమాన్ ఫీడర్, వెంకటసాయి ఫీడర్ పరిధిలోని 3వ తేదీ శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడిఈ సాయినేని నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 3 గంటల వరకు ఫీడర్‌ల పరిధిలోని పద్మశాలి స్ట్రీట్, లక్ష్మీనగర్, వీఎస్ఎల్ కాంప్లెక్స్, వాసవికాలనీ, ఓల్డ్‌బజార్, కమాన్ టు హౌజింగ్ బోర్డు రోడ్డు, రాఘవేంద్రనగర్, వందన అపార్ట్‌మెంట్స్, స్కాలర్స్‌స్కూల్, గాయత్రినగర్, షాషామహల్, మధుగార్డెన్ ఏరియా, పోచమ్మవాడ, కోతిరాంపూర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. వావిలాలపల్లి ఫీడర్ పరిధిలోని వావిలాలపల్లి, జెండాగద్దె, అల్ఫోర్స్‌మెయిన్ కాంపస్ ఏరియాలో ఉదయం 8 గంటల నుండి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

● 11కెవి శివనగర్ ఫీడర్ పరిధిలోని రాంనగర్, మంకమ్మతోట, మార్కెండేయనగర్, ప్రగతినగర్, సప్తగిరి కాలనీ, శివనగర్, రాజీవ్‌పార్కు, హస్నాపూర్ కాలనీ, బతుకమ్మ కాలనీ, టెలిఫోన్ క్వార్టర్స్ సప్తగిరి బైపాస్ ఏరియా పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్-2 ఏడిఈ ఎం సుధీర్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

● తిమ్మాపూర్: మండలంలోని పలు గ్రామాల పరిధిలో 3వ తేదీ శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పాడనున్నట్లు అలుగునూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈ వెంకటరమణ తెలిపారు. మన్నెంపల్లి సబ్‌స్టేషన్‌కు వచ్చే 33కెవి లైను కింద చెట్లు తొలగించేందుకు మన్నెంపల్లి, మల్లాపూర్, పోరండ్ల గ్రామాలకు శనివారం ఉదయం 8.30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పాడుతుందని ఏఈ వెంకటరమణ తెలిపారు.

● గన్నేరువరం: మండలంలోని గన్నేరువరం, చొక్కారావుపల్లి, చాకలివానిపల్లి, ఖాసింపేట, మైలారం, సాంబయపల్లి, పారువెల్ల గ్రామాల్లో శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ ఆంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాలలోని 33కెవి విద్యుత్ లైన్ల కింద ఉన్న చెట్ల తొలగింపు కార్యక్రమంలో భాగంగా విద్యుత్‌ను నిలిపివేయడం జరుగుతుందని ప్రజలు సహకరించాలని కోరారు.

దళితబంధు రెండో విడత డబ్బులు విడుదల చేయాలి

ఇల్లందకుంట, ఫిబ్రవరి 2: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దళితబంధు కుటుంబాలకు వెంటనే రెండో విడత దళితబంధు నిధులు విడుదల చేయాలని ఎంపీడీవో తీగల శంకర్‌కు దళితులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మొదటి విడతలో జమ అయిన డబ్బులతో కిరాణం షాపు, మినీ డెయిరీ, ఇతర షాపులు నడుపుకుంటూ జీవనోపాధి పొందుతున్నామన్నారు. రెండో విడత డబ్బులు కూడా తమ బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయని కానీ వాటిని ఫ్రీజ్ చేశారన్నారు. ఎన్నికల తర్వాత నిధులు విడుదల చేస్తామని చెప్పి ఇప్పటికీ విడుదల చేయలేదన్నారు. ప్రభుత్వం దళితుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. వెంటనే రెండో విడత నిధులు విడుదల చేసి తమని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, మురళీ, ప్రమోద్, రవీందర్, తిరుపతి, రాజేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బ్రహ్మోత్సవాలపై మంత్రి సమీక్ష

కరీంనగర్ కల్చరల్, ఫిబ్రవరి2: మార్కెట్ రోడ్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారని ఈవో ఉడుతలు వెంకన్న తెలిపారు. అంతకు ముందు ఉదయం 8 గంటలకు స్వామి వారిని మంత్రి దర్శించుకుంటారని ఈవో తెలిపారు.

కాంగ్రెస్ ఎంపీ టికెట్ కోసం వెలిచాల రాజేందర్‌రావు దరఖాస్తు



గాంధీభవన్‌లో దరఖాస్తు చేస్తున్న వెలిచాల రాజేందర్‌రావు

కరీంనగర్ అర్బన్, ఫిబ్రవరి 2: కాంగ్రెస్ పార్టీ నుంచి కరీంనగర్ లోక్‌సభ అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని కోరుతూ సీనియర్ నాయకులు వెలిచాల రాజేందర్‌రావు హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. తన అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు, ఇంచార్జిలను రాజేందర్‌రావు కోరారు.

హుజూరాబాద్ సబ్ జైలు సందర్శన

హుజూరాబాద్, ఫిబ్రవరి 2: హుజూరాబాద్ సబ్ జైలును శుక్రవారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, ఇన్‌చార్జీ చైర్మన్ కె వెంకటేష్ సందర్శించారు. ఈ సంద ర్భంగా జైలులోని ఖైదీల యోగ క్షేమాలను, భోజన వసతి, ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జైలులో సరుకులు నాణ్యతమైనవి, కూరగాయలు తాజాగా ఉండాలని సిబ్బందికి సూచించారు.

ప్రత్యేకాధికారిని కలిసిన నాయకులు

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 2: ఆసిఫ్‌నగర్ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టిన ఏఓ రంజిత్‌కుమార్‌ను ఎంపిటీసీ సభ్యులు దావకమలామనోహర్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, కారోబార్ దుర్గేష్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ జాబ్‌కార్డులను పునరుద్ధరించాలి

కరీంనగర్ అర్బన్, ఫిబ్రవరి 2: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తొలగించిన ఉపాధిహామీ జాబ్‌కార్డులను పునరుద్ధరించాలని టీపీసీసీ ఎస్సీసెల్ సీనియర్ వైస్ చైర్మన్ వెన్న రాజమల్లయ్య ఒక ప్రకటనలో కోరారు. ఉపాధిహామీ పథకానికి బడ్జెట్‌ను రెట్టింపుచేయాలన్నారు. యూపీఏ ప్రభుత్వం ఉపాధిహామీ పథకం ప్రారంభించి 18 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా రామడుగు మండలం వెదిరలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించాలని వినతి

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 2: కొత్తపల్లి మండలం కమాన్‌పూర్ గ్రామంలో తన భూమికి పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించాలని తీగల మునీందర్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. సర్వే నెంబర్ 120, 123లో ఉన్న భూమిని అమ్మేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుని నాకు న్యాయం చేయాలని వినతిపత్రంలో కోరారు.

గీతకార్మిక సంఘం ఎన్నికలు

వీణవంక ఫిబ్రవరి2: మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం అధ్యక్షునిగా చేపూరి మొగిలిని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా తిప్పని చంద్రయ్య,కార్యదర్శిగా సతీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తమ ఎన్నికకు సహకరించిన డైరెక్టర్లకు, గీత కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమములో దూలం మల్లయ్య, శ్రీనివాస్,అశోక్ వెంకటేష్,శ్రీను,అనిల్,కోమురయ్య,శంకరయ్య,ఐలయ్య,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

చింతకుంట సమ్మక్క సారలమ్మ జాతర టెండర్లు పూర్తి

కరీంనగర్ కల్చరల్, ఫిబ్రవరి 2: చింతకుంటలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా శుక్రవారం పలు అంశాలకు టెండర్లు పూర్తయినట్లు జాతర అధికారి నాగుల అనిల్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్కింగ్, పాన్‌షాపు, హోటళ్లు, స్వీట్‌హౌజ్‌తో పాటు బెల్లం, కొబ్బరికాయలు, కోళ్ల అమ్మకాలకు టెండర్లు పూర్తయినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతర ఈఓ నాగుల అనిల్‌కుమార్‌తో పాటు క్లర్క్ పాత మహేందర్, జాతర వ్యవస్థాపకులు ఎల్లమ్మ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డుకు ఆర్థికసాయం

హుజూరాబాద్, ఫిబ్రవరి 2: హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పనిచేసే సంపత్ అనే హోంగార్డు ఇటీవల ప్రమాదవశాత్తు మోటర్ సైకిల్ పైనుంచి కింద పడగా తీవ్ర గాయాలయ్యాయి. తలకు సర్జరీ కావడంతో చికిత్స కోసం హుజూరాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఐ బొల్లం రమేష్, ఎస్ఐ రాజులతో పాటు సిబ్బంది రూ. 50లు సంపత్ కుటుంబానికి అందజేశారు.

నేడు నియోజకవర్గ స్థాయి కృతజ్ఞత సభ

హుజూరాబాద్, ఫిబ్రవరి 2: హుజూరాబాద్ పట్టణంలోని సాయిరూప గార్డెన్‌లో ఈ నెల 3న నియోజకవర్గ స్థాయి కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజక వర్గంలోని కార్యకర్తలు, నాయకులు హాజరు కావాలని ఆయన కోరారు.

మొలంగూర్‌లో ఉపాధి హామీ వేడుకలు

శంకరపట్నం, ఫిబ్రవరి 2: మండలంలోని మొలంగూర్ గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం అమలులోకి వచ్చి పదేళ్ల పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఉపాధిహామీ సిబ్బంది వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అనుపమ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మమత, ఫీల్డ్ అసిస్టెంట్ రాజ్‌కుమార్, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో ఆశీర్వాద కార్యక్రమం

చొప్పదండి, ఫిబ్రవరి 2: చొప్పదండి పట్టణంలోని వీణధరి పాఠశాలలో శుక్రవారం ఆశీర్వాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు రాబోయే పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించాలని తల్లిదండ్రులు ఆశీర్వదించారు. శ్రీజ్ఞానసరస్వతీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొలువుదీరిన పంచాయతీ ప్రత్యేకాధికారులు

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 2: కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలంలోని పంచాయతీల్లో ప్రత్యేకాధికారులు బాధ్యతలు చేపట్టారు. కరీంనగర్ రూరల్ మండలంలో 17గ్రామ పంచాయతీలుండగా బహదూర్‌ఖాన్ పేట్, చామనపల్లి గ్రామ పంచాయతీలకు పీఆర్ ఏఈ బి రమణారెడ్డి, బొమ్మకల్ మేజర్ గ్రామ పంచాయతీకి తహసీల్దార్ పి నవీన్‌కుమార్, చేగుర్తి, గోపాల్‌పూర్ గ్రామ పంచాయతీలకు ఎంపీఓ జగన్మోహన్‌రెడ్డి, చర్లబూత్కూర్ గ్రామానికి ఎంపిపి సూపరింటెంట్ సంపత్‌కుమార్, దుబ్బపల్లికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జి నిర్మల, దుర్శేడ్, నల్లగుంటపల్లి గ్రామాలకు పశువైద్యాధికారి జి రామకృష్ణ, ఎలబోతారంకు ఇరిగేషన్ ఏఈ ఎస్ మౌనిక, ఫకీర్‌పేట్‌కు ఇరిగేషన్ ఏఈ నలినీకాంత్, ఇరుకుల్ల గ్రామానికి డిప్యూటీ తహసీల్దార్ ఎ శంకర్, జూబ్లీనగర్, నగునూర్ గ్రామాలకు ఎంపిడిఓ దివ్యదర్శన్‌రావు, మందులపల్లి, మొగ్దుంపూర్ గ్రామ పంచాయతీలకు వ్యవసాయాధికారి బి సత్యం, తహేర్‌కొండాపూర్‌కు మండల ప్లానింగ్ అధికారి కె శ్రీనివాస్‌రెడ్డి నియమితులయ్యారు.

● కొత్తపల్లి మండలంలో ఎనిమిది గ్రామ పంచాయతీలుండగా ఆసిఫ్‌నగర్ గ్రామ పంచాయతీకి వ్యవసాయాధికారి రంజిత్‌కుమార్, బద్దిపల్లికి ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ ఎం అనూష, చింతకుంటకు ఎంపిఓ డి శ్రీనివాస్, ఎలగందల్‌కు తహసీల్దార్ పి రాజేష్, కమాన్‌పూర్ డిప్యూటీ తహసీల్దార్ కె సుమలత, ఖాజిపూర్‌కు ఇరిగేషన్ ఏఈ ఖాళీదాస్, మల్కాపూర్‌కు ఎంపిడిఓ ఎ శ్రీనివాస్‌రెడ్డి, నాగులమల్యాలకు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ నవీన్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు.

●వీణవంక: మండలంలోని సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో పరిపాలన కోసం ప్రత్యేక అధికారులను నియమించారు. 13 మంది గెజిటెడ్ అధికారులు ఇద్దరు నాన్ గెజిటెడ్ అధికారులకు గ్రామల ప్రత్యేక అధికారులుగా నియామించారు.ఎంపీడీవో శ్రీనివాస్ వీణవంక,వల్బాపూర్ గ్రామనికి పిఆర్ఎఈ రాంబాబులు ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు చేపట్టారు.

● గన్నేరువరం: సర్పంచుల పదవీకాలం గురువారంతో ముగిసినందున మండలంలోని 16 గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నియమించినట్లు ఎంపీడీవో స్వాతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల వారీగా అధికారుల వివరాలు.. చాకలివానిపల్లి, చీమలకుంటపల్లి గ్రామాలకు ప్రత్యేకాధికారిగా తహశీల్దారు భిక్షపతి, చొక్కారావుపల్లి, గోపాల్‌పూర్ గ్రామాలకు ఎంపీడీవో స్వాతి, గన్నేరువరం, గుండ్లపల్లి, యాస్వాడ గ్రామాలకు ఎంపీవో నర్సింహారెడ్డి, పారువెల్ల, ఖాసింపేట గ్రామాలకు ఏవో కిరణ్మయి, మైలారం, సాంబయపల్లి గ్రామాలకు అంగన్‌వాడి సూపర్‌వైజర్ ఇస్రావత్ సుల్తానా, గునుకుల కొండాపూర్, పీచుపల్లి గ్రామాలకు మిషన్‌భగీరథ ఏఈ వీర బ్రహ్మం, హన్మాజిపల్లి గ్రామానికి పంచాయితీరాజ్ ఏఈ స్నేహజ్యోతి, జంగపల్లి గ్రామానికి ఇరిగేషన్ ఏఈఈ రాజ్‌కుమార్, మాధాపూర్ గ్రామానికి ఎంపీఎస్‌వో సాగర్‌లు ప్రత్యేకాధిరాలుగా శుక్రవారం నుంచి బాధ్యతలను స్వీకరించారు.

● హుజూరాబాద్ రూరల్: మండలంలోని రంగాపూర్ గ్రామ ప్రత్యేక అధికారిగా కొమ్మిరెడ్డి జీవన్‌రెడ్డి శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయానికి రాగా మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్ శాలువాతో సత్కారించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి బిల్లుల విషయాన్ని తీసుకెళ్లి బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.



మల్కాపూర్‌లో బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డికి సన్మానం

● శంకరపట్నం: మండలంలోని పలు గ్రామాలకు ప్రత్యేకాధికారులను శుక్రవారం నియమించారు. కేశవపట్నం, కొత్తగట్టు, రాజాపూర్ గ్రామాలకు ఎంపీడీవో నల్ల శ్రీవాణి, వంకాయగూడెం, మొలంగూర్ గ్రామాలకు తహసీల్దార్ అనుపమ, చింతగుట్ట, లింగాపూర్, మక్త, తాడికల్ గ్రామాలకు ఎంపీవో బషీరుద్దీన్‌లకు బాధ్యతలను అప్పగించారు. వీరితో పాటు పంచాయతీరాజ్, రెవెన్యూ, ఇరిగేషన్, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, అగ్రికల్చర్, ఐసీడీఎస్ డిపార్ట్‌మెంట్‌ల్లో పనిచేసే అధికారులను ప్రత్యేకాధికారులుగా గ్రామ పరిపాలనలో భాగస్వాములు కానున్నారు.

● తిమ్మాపూర్: మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాలయ్య పల్లి గ్రామానికి (డిప్యూటి తహసిల్థార్ కె.లక్ష్మణ్), గొల్లపల్లి, ఇందిరాన గర్ గ్రామాలకు (మండల వ్యవసాయధికారి జె.సురేందర్), జుగుం డ్ల(మండ ప్లానింగ్ స్టాటిస్టికల్ ఆఫిసర్), కొత్తపల్లి (సి.శ్రీలత, ఐసిడిఎస్ సూపర్ వైజర్), లక్ష్మిదేవిపల్లి(ఏ.సురేందర్‌రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ), మహత్మానగర్, మన్నేంపల్లి, నర్సింగపూర్ (బి.కిరణ్ కుమార్, ఎంపీవో), మక్తపల్లి(పద్మ, ఐసిడిఎస్ సూపర్ వైజర్), మల్లాపూర్, నుస్తులాపూర్ (కె.సురేందర్‌రెడ్డి, మండల పశువైద్యాధికారి), మొగిళిపా లెం(కె.రవి ప్రసాద్, పంచాయితీరాజ్ డిఈఈ), నల్లగొండ, రామకృష్ణ కాలనీ(కె.కనుకయ్య, తహసీల్దార్), నేదునూర్(అహ్మద్ అలీ, అసిస్టెంట్ రిజిస్ట్రార్), పర్లపల్లి(జి.భారతి, పశువైద్యాధికారి), పొలంపల్లి(ఈ.శ్రవన్ కుమార్, (సూపరింటెండెంట్, ఎంపిపి), పోరండ్ల(టి.క్రిష్ణ స్వామి, ఆర్‌డబ్ల్యూఎస్, ఏఈఈ), రాంహనుమాన్ నగర్ (ఎం.కార్తిక్,మీషన్ భాగీరథ ఏఈఈ), రేణికుంట, తిమ్మాపూర్ (సి.రవీందర్‌రెడ్డి, ఎంపిడివో),వచ్చునూర్(కెడి.సంబారావు, పశువైద్యాధి కారి) ప్రత్యేకాధికారులుగా బాధ్యతలు స్వీకరించారు.